# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన**.　　　　　　　　　　　తేదీ.**<u>02.06.2025</u>**.

**<u>ద్విచక్ర వాహనదారులకు మరియు భారీ వాహనముల డ్రైవర్లకు సూచనలు:</u>**

**ఈ మధ్యకాలంలో ద్విచక్ర వాహనదారులు చాలామంది భారీ వాహనాలకు ఎడమవైపు పడి ప్రమాదవశాత్తు మరణించుచున్నారు వీటిని నివారణార్థం ద్విచక్ర వాహనదారులకు మరియు భారీ వాహనముల డ్రైవర్లకు ఈ క్రింది కొన్ని సూచనలు చేయబడుతున్నవి.**

- భారీ వాహనదారుల డ్రైవర్లు కుడివైపున ఉండటం వలన ఎడమ వైపు వాహనములను గుర్తించుటకు కష్ట సాధ్యం అవుటువలన ఎడమవైపు ప్రయాణించు ద్విచక్ర వాహనదారులు ప్రమాదములకు గురై మరణించు చున్నారు కావున ద్విచక్ర వాహనదారులు భారీ వాహనములను Over take చేయనప్పుడు భారీ వాహనములకు కుడివైపుకు తగు జాగ్రత్తలు తీసుకొని Over take చేయవలెను.
- ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు ISI మార్కు కలిగిన హెల్మెట్లను ధరించవలెను
- భారీ వాహనదారులు కచ్చితంగా క్లీనర్ను ఉపయోగించుకోవలేను.
- వాహనదారులు అందరు కూడా Valid లైసెన్స్ కలిగి ఉండవలెను.
- వాహనానికి సంబంధించిన రికార్డులు అన్నీ కూడా (Insurance, RC, Pollution, etc.) కచ్చితంగా కలిగి ఉండవలెను.
- భారీ వాహనదారులు రోడ్డుపై ప్రయాణించినప్పుడు నిర్ణీత ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయవలెను నిర్ణీత ప్రదేశంలోనే తగు జాగ్రత్తలు తీసుకొని (పార్కింగ్ లైట్స్) పార్క్ చేయవలెను.
- భారీ వాహనములు బ్రేక్ డౌన్ అయినయెడల వాహనదారులు పోలీస్ కంట్రోల్ రూమ్ కానీ నేషనల్ అథారిటీస్ ఆఫ్ ఇండియా వారికి గాని (1033) కాల్ చేసి తెలియపరచవలెను. అట్లానే ప్రమాద నివారణ చర్యలను చేపట్టవలెను.
- ద్విచక్ర వాహనము నడుపువారు చాలామంది పోలీస్ వారిని చూసి మాత్రమే హెల్మెట్ ధరిచుచున్నారు. పోలీసు వారు లేని ప్రదేశములలో హెల్మెట్ వాహనము నకు ముందు గాని వెనుక వైపు ఉంచు తున్నారు. అట్టి వారికీ CC Camera footage ద్వార Capture చేసినఫోటోల ద్వార చలాన పడుతుంది. కాబట్టి ద్విచక్ర వాహనము నడుపువారు తప్పని సరిగా హెల్మెట్ శిరస్సుకు పెట్టుకొని ప్రయానించవలెను.
- చట్టములు అన్నీ కూడా ప్రజల సౌక్యార్థం మరియు జాగ్రత్తలు కోసం గవర్నమెంట్ వారు రూపొందించినారు. దాన్ని భారంగా కాకుండా బాధ్యతగా స్వీకరించి ప్రతి పౌరుడు కూడా పాటించవలెను అట్ల చేయని యెడల పోలీసులు వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులు అగుదురు.

* * *